99. 'టి' కప్పును పైనుండి చూసినప్పుడు ఏ ఆకారంలో కనిపిస్తుంది.

1) దీర్ఘ చతురస్రాకారం 2) శంకువు

3) వృత్తాకారం 4) స్థూపాకారం

100. వందల స్థానంలోని అంకె ఒకట్ల స్థానంలోని అంకె కన్న 3 రెట్లు ఉండి, పదుల స్థానంలోని 1 గల అన్ని మూడంకెల సంఖ్యలను రాయండి.

1) 311 2) 612 3) 913 4) పైవన్నీ

101. ఒక హెలికాప్టర్ 1 గంటకు 600 కి.మీ. దూరం ప్రయాణించగలదు. అయిన అది 4 గంటలలో ప్రయాణించే దూరం ఎంత ? మీటర్లలో తెలపండి?

1) 2400 మీ 2) 24,000 మీ.

3) 2,40,000 మీ 4) 24,00,000 మీ.

102. పూర్ణాంకాలలో వ్యవకలనం స్థిత్యంతర ధర్మాన్ని, భాగాహార స్థిత్యంతర ధర్మాన్ని పాటిస్తుందా?

1) వ్యవకలనం స్థిత్యంతర ధర్మాన్ని పాటిస్తుంది కానీ భాగహారం స్థిత్యంతర ధర్మాన్ని పాటించదు.

2) వ్యవకలనం స్థిత్యంతర ధర్మాన్ని పాటించదు కానీ భాగహారం స్థిత్యంతర ధర్మాన్ని పాటిస్తుంది.

3) రెండూ పాటిస్తాయి

4) రెండూ పాటించవు

103. కింది వానిలో గుణకార స్థిత్యంతర ధర్మాన్ని సూచించేది?

1) $a+b=b+a$

2) $a\times(b\times c)=(a\times b)\times c$

3) $a\times b=b\times a$

4) $a+(b+c)=(a+b)+c$

104. రెండు సంఖ్యల యొక్క క.సా.గు. 290 మరియు వాటి లబ్ధం 7250 అయిన వాటి గ.సా.భా. ఎంత?

1) 20 2) 25 3) 30 4) 35

105. కింది వానిలో '11' చే నిశ్శేషంగా భాగించబడే సంఖ్య?

1) 859484 2) 835687

3) 19091908 4) 729843

106. $P=$ రూ. 1500, $T=$ 2 సం. లు. $R=6\frac{1}{2}\%$ అయిన వడ్డీ $I=?$

1) రూ. 185 2) రూ. 195 3) రూ. 205 4) రూ. 175

107. కింది వానిని అవరోహణ క్రమంలో రాయండి.

$\frac{1}{6},\frac{2}{3},\frac{3}{9},\frac{5}{6}$

1) $\frac{2}{3},\frac{5}{6},\frac{1}{6},\frac{3}{9}$ 2) $\frac{1}{6},\frac{3}{9},\frac{2}{3},\frac{5}{6}$

3) $\frac{5}{6},\frac{2}{3},\frac{3}{9},\frac{1}{6}$ 4) $\frac{1}{6},\frac{2}{3},\frac{3}{9},\frac{5}{6}$

108. కమ్మీ రేఖా చిత్రంలో ......

1) అన్ని కమ్మీల పొడవులు సమానం

2) అన్ని కమ్మీల వెడల్పులు సమానం

3) అన్ని కమ్మీల చుట్టుకొలతలు సమానం

4) అన్ని కమ్మీల వైశ్యాల్యాలు సమానం

109. సురేష్ వద్ద గల పుస్తకాల సంఖ్య రెట్టింపు కన్నా మూడు పుస్తకాలు ఎక్కువగా రేఖ వద్ద ఉన్నాయి. ఈ సంబంధాన్ని చరరాశి '$Y$' ఉపయోగించి రాయండి.?

1) $3y+2$ 2) $2y-3$ 3) $2y\times3$ 4) $2y+3$

110. ఒక దీర్ఘచతురస్రాకార ప్లాటు వైశ్యాము 2400 చ.మీ. దీని పొడవు, వెడల్పులు $3:2$ నిష్పత్తిలో ఉన్న దీని చుట్టుకొలతను కనుగొనుము.

1) 400 మీ 2) 250 మీ 3) 150 మీ 4) 200 మీ

111. 40 మీ. పొడవు గల ఒక దీర్ఘ చతురస్రము యొక్క వైశాల్యము 1120 చ.మీ. అయిన దాని వెడల్పు?

1) 22మీ 2) 24మీ 3) 28మీ 4) 18మీ

112. దీపక్ ఒక ఇంటిలో $\frac{2}{5}$ భాగం ఒక రోజులో రంగు వేయగలడు. ఇదే వేగంతో పని చేస్తే ఆ ఇంటికి పూర్తి గా రంగు వేయుటకు ఎన్ని రోజులు పడుతుంది?

1) 4 రో 2) $3\frac{1}{2}$ రో 3) 3రో 4) $2\frac{1}{2}$ రో

113. 15 సంవత్సరాల తర్వాత హేమ యొక్క వయస్సు ఆమె ప్రస్తుత వయస్సుకు 4 రెట్లు అగును అయిన ఆమె ప్రస్తుత వయస్సు ఎంత?

1) 6 సంవత్సరాలు 2) 5 సంవత్సరాలు

3) 4 సంవత్సరాలు 4) 3 సంవత్సరాలు

114. 14 సెం.మీ. వ్యాసార్ధం, 10 సెం.మీ. చాపముగా గల సెక్టారు వైశాల్యం?

1) 70 చ.సెం.మీ 2) 80 చ.సెం.మీ

3) 90 చ.సెం.మీ 4) 75 చ.సెం.మీ

115. సమున్నత సంయుక్త సంఖ్యలు అనుభావనను ప్రవేశపెట్టిన వారు?

1) ఆర్యభట్ట 2) యూక్లిడ్

3) భాస్కరాచార్య 4) రామానుజన్

116. అనుభవం ద్వారా లేదా అభ్యాసం ద్వారా లేదా శిక్షణ ద్వారా జరిగే ఆశించిన ప్రవర్తన మార్పులను....... అంటారు.

1) లక్ష్యాలు 2) బోధన 3) అభ్యసనం 4) స్పష్టీకరణ

117. పిల్లలలో ఆత్మవిశ్వాసం, స్వయంకృషి, క్రమశిక్షణ అలవర్చదానికి ఉపయోగపడు పద్ధతి?

1) ఆగమన పద్ధతి 2) ప్రాజెక్టు పద్ధతి

3) విశ్లేషణ పద్ధతి 4) నిగమన పద్ధతి

118. సమతల జ్యామితిలోని ఏ అంశాన్నయినా సరే బోధించడానికి ఉపయోగపడేది

1) జియో బోర్డు 2) గ్రిడ్ బోర్డు

3) నల్లబల్ల 4) పెగ్ బోర్డు

119. ఒక శీర్షికను అనేక భాగాలుగా విడగొట్టి సులభమైన ప్రాథమిక విషయాలను క్రింది తరగతుల్లో చెప్పి కఠినమైన విషయాలను క్రమక్రమంగా పెద్ద తరగతులలో చేప్పె పద్ధతి

1) సర్పిల పద్ధతి 2) శీర్షిక పద్ధతి

3) ఏకకేంద్ర పద్ధతి 4) పై అన్నియు

120. కరికులం అనే పదం ఏ భాషకు చెందింది

1) గ్రీకు 2) లాటిన్ 3) అరబిక్ 4) ఏదీకాదు

## ENVIRONMENTAL STUDIES -CONTENT

121. ప్రపంచంలో అతి చిన్న పక్షి ఏది?

1) హమ్మింగ్ బర్డ్ 2) నిప్పు కోడి

3) రాబందు 4) రామచిలుక

122. సంఘజీవనంలో ఆదర్శప్రాయమైనవి?

1) తేనెటీగలు 2) కందిరీగలు 3) చీమలు 4) పైవన్నీ

123. అష్టదిగ్గజాలు ఎవరి ఆస్థానంలో ఉండేవారు?

1) గణపతి దేవుడు 2) గౌతమీపుత్రి శాతకర్ణి

3) రామరాయులు 4) శ్రీకృష్ణదేవరాయలు

124. "శరీర నిర్మాణకాలు అని వేటినంటారు?

1) పిండి పదార్థాలు 2) క్రొవ్వులు

3) మాంసకృత్తులు 4) విటమిన్లు

LIVEWORKSHEETS